సాక్షి
అనకాపల్లి

శుక్రవారం । 7 । ఏప్రిల్ । 2023



చంద్రబోస్‌కు అభినందనలు

విశాఖ: గేయ రచయిత, ఆస్కార్ విజేత చంద్రబోస్‌ను ఎంఎస్ఎంఈడీసీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ సత్కరించారు.



సహస్ర తులసిపూజ

విశాఖ: కనకమహాలక్ష్మికి గురువారం సహస్ర తులసిపూజ నిర్వహించారు. పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు.

వర్షసూచన

అనకాపల్లి టౌన్: రాగల అయిదురోజుల్లో మూడురోజుల పాటు వర్షసూచన ఉందని ఆర్ఏఆర్ఎస్ వాతావరణ విభాగం శాస్త్రవేత్త ఎంబీజీఎస్ కుమారి గురువారం పేర్కొన్నారు. ఈనెల 7న 4 మి.మీ., 8న 15 మి.మీ., 11న 8 మి.మీ. వర్షం కురుస్తుందని తెలిపారు. ఉష్ణోగ్రతలు 32.7 నుంచి 32.8 డిగ్రీల వరకు నమోదు కావచ్చన్నారు.

	ఇఫ్తార్ (శుక్ర)	సహర్ (శని)
అనకాపల్లి	6-15	4-32
నర్సీపట్నం	6-18	4-31

రంజాన్ వేళలు

కొత్త జేసీ జాహ్నవి

- జీవీఎంసీ కమిషనర్‌గా సాయికాంత్ వర్మ
- ఈపీడీసీఎల్ సీఎండీగా పృథ్వీతేజ్



జాహ్నవి



సాయికాంత్ వర్మ

సాక్షి, అనకాపల్లి: జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ప్రస్తుత ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ ఎం.జాహ్నవి నియమితులయ్యారు. ప్రస్తుతం ఇక్కడ జేసీగా ఉన్న కల్పనాకుమారి సీతంపేట ఐటీడీఏ పీవోగా బదిలీ అయ్యారు. 2018 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన జాహ్నవి అనంతపురం జిల్లాలో శిక్షణ పొందారు. గతంలో చిత్తూరు జిల్లా మదనపల్లి సబ్ కలెక్టర్‌గా, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జేసీగా పనిచేశారు. బదిలీపై వెళుతున్న కల్పనాకుమారి అనకాపల్లి కొత్త జిల్లాగా ఆవిర్భవించిన నాటి నుంచి జేసీగా సేవలందించారు. మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని వ్యసనాల బారి నుంచి తప్పించేందుకు మునగపాక మండలంలో ప్రయోగాత్మకంగా 'విముక్తి' పథకాన్ని అమలు చేసి సత్ఫలితాలు సాధించారు.

కృష్ణా జిల్లా కలెక్టర్‌గా రాజాబాబు

జీవీఎంసీ కమిషనర్‌గా చిత్తూరి మచ్చరోతు సాయికాంత్ వర్మను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఈయన వైఎస్సార్ కడప జిల్లాలో జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 2015 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఈయన తొలుత తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. సీతంపేట ఐటీడీఏ పీవోగా పనిచేశారు. ప్రస్తుత జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు కృష్ణా జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వెళుతున్నారు. రాజాబాబు విశాఖలో తక్కువ కాలం పనిచేసినా.. ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్, జి–20 సదస్సులను సమర్థవంతంగా నిర్వహించినందుకుగాను ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనను కృష్ణా జిల్లా కలెక్టర్‌గా నియమించింది. ఇంధన శాఖ డిప్యూటీ సెక్రటరీ, ఏపీపీఎఫ్‌సీ ఎండీగా విధులు నిర్వహిస్తున్న 2018 బ్యాచ్‌కు చెందిన ఇమ్మాది పృథ్వీతేజ్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీగా బదిలీ వస్తున్నారు.

పల్లె ముంగిట ఫ్యామిలీ డాక్టర్

పల్లె బతుకులకు పండగొచ్చింది. ట్రయల్ రన్‌గా మొదలైన 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమం గురువారం నుంచి పూర్తి స్థాయిలో అమల్లోకి వచ్చింది. గ్రామాల్లో వైద్యమంటే.. నంచి(ఆర్ఎంపీ/పీఎంపీ) వైద్యులే దిక్కు. సీఎం జగన్ పాలనలో ఎంబీబీఎస్ వైద్యులు ఇంటింటికీ వెళ్లి మంచానపడ్డ రోగులకు వైద్యం అందిస్తున్నారు. పేదల ఆరోగ్యానికి జగనన్న తరపున భరోసానిస్తున్నారు.

- గుల్లేపల్లిలో డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు, నరసింగబిల్లిలో మంత్రి అమర్‌నాథ్ చేతుల మీదుగా ప్రారంభం



కె.కోటపాడు : గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంటి ముంగిటే మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమాన్ని ప్రారంభించారని డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. గుల్లేపల్లి గ్రామంలో గురువారం 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమానికి కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టితో కలిసి ఉప ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. గ్రామంలోని వైఎస్సార్ హెల్త్ వెల్‌నెస్ భవనంలో 'ఫ్యామిలీ డాక్టర్' సేవల కోసం రోగులు వేచి ఉండే గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు మాట్లాడుతూ ప్రపంచంలో అభివృద్ధి చెందిన రెండు, మూడు దేశాల్లో అమల్లో ఉన్న 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమాన్ని మన దేశంలో మొట్టమొదటిసారిగా సీఎం జగన్ ప్రారంభించారని కొనియాడారు. ఇది మిగతా రాష్ట్రాలకు మార్గదర్శకంగా మారనుందన్నారు. గ్రామీణ ప్రజలకు హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల ద్వారా 24 గంటలూ వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. పీహెచ్‌సీలోని ఇద్దరు వైద్యులలో ఒకరు 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమం ద్వారా నెలకు రెండుసార్లు ప్రతి గ్రామాన్ని సందర్శిస్తారని, ఓపీ సేవలతోపాటు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలకు వెళ్లి విద్యార్థులను పరీక్షిస్తారన్నారు. మంచాన ఉన్న రోగులకు వారి ఇంటి వద్దనే చికిత్స అందిస్తారని చెప్పారు.

కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి మాట్లాడుతూ 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమం ద్వారా 67 రకాలైన వ్యాధులకు సంబంధించిన వైద్యంతోపాటు మందులు కూడా అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ట్రయల్ రన్‌లో అనకాపల్లి జిల్లా రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలిచిందన్నారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు కూడా సేవలందించాలని వైద్య సిబ్బందిని సూచించారు. పల్లె ప్రజలు మెరుగైన వైద్యానికి ఆస్పత్రులకు వెళ్లేందుకు ఎన్నో వ్యయప్రయాసలు పడాల్సి వస్తోందని, ఇపుడు వారి వద్దకే వైద్య సిబ్బంది వస్తున్నారని పేర్కొన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో జ్యోతి, వైద్యాధికారులు నిర్మల, సుబ్రమణ్యం, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ, ఎంపీహెచ్ఈవో కె.వి.రాజశేఖర్, తహసీల్దార్ జె.రమేష్‌బాబు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, సర్పంచ్ బండారు దేముళ్లు పాల్గొన్నారు.



గుల్లేపల్లిలో హెల్త్ వెల్‌నెస్ భవనంలో డ్యూటీ డాక్టర్ గదిని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు, కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి



నరసింగబిల్లిలో ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న పరీక్షలను పరిశీలిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్



గుల్లేపల్లిలో చికిత్స అనంతరం రోగికి మందులు అందిస్తున్న వైద్య సిబ్బంది



సీఎం ప్రసంగం ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న డిప్యూటీ సీఎం, కలెక్టర్



నాతవరం మండలం చమ్మచింత గ్రామంలో పసికందును ఇంటి వద్దనే పరీక్షిస్తున్న డాక్టర్

ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకం

కశింకోట: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా నిలవనుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. మండలంలోని నరసింగబిల్లి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం వినూత్నమైందని, దేశం మొత్తం మీద మన రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రజలందరినీ ఆరోగ్యవంతులను చేసే ధ్యేయంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని కొనియాడారు. దీని ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉండే వైద్యులు తమకు నిర్దేశించిన సచివాలయాల్లో నెలకు కనీసం రెండుసార్లు ప్రజలకు ఉదయం నుంచి సాయంత్రం వరకు వైద్య సేవలందిస్తారన్నారు. ఎప్పుడూ ఒకే వైద్యుని పర్యవేక్షణలో ఉండటం వల్ల రోగి ఆరోగ్య పరిస్థితిపై సమగ్ర అవగాహన కలిగి ఉండి ఏ సమయంలోనైనా సరైన వైద్యం అందివ్వడానికి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం దోహదం చేయగలదన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి మాట్లాడుతూ దేశంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ఎక్కడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో రోగులకు అన్నిసేవలు ఉచితంగా అందించనున్నట్టు తెలిపారు. మందులతోపాటు టెస్టులు చేస్తారన్నారు. ఉన్నత వైద్యం కోసం స్పెషలిస్టులను సంప్రదించి వైద్యం అందించడం, జిల్లా ఆస్పత్రులకు సిఫార్సు చేసి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హేమంత్ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ఏడాది పాటు అమలు చేసిన తర్వాత వ్యాధిగ్రస్తుల సంఖ్య బాగా తగ్గుతుందన్న ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పల్నాడు జిల్లాలో ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమ లైవ్‌ను సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రెండు టీవీల ద్వారా ప్రదర్శించారు. కశింకోట, తాళ్లపాలెం పీహెచ్‌సీల వైద్యాధికారులు తిరుపతిరావు, రమేష్‌నాయుడు, ఎంపీపీ కలగా లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు, సర్పంచ్‌లు కోన అరుణ, కొట్టి రాము, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



గుడివాడలో రోగిని ఆయన ఇంట్లోనే పరీక్షిస్తున్న రావికమతం పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీనివాస్

నెలాఖరుకు టిడ్కో గృహాల పంపిణీ

- టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్

యలమంచిలి : ఈ నెలాఖరుకు టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించనున్నట్లు రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం యలమంచిలి మున్సిపాలిటీ యర్రవరం వద్ద నిర్మించిన టిడ్కో గృహాలను ఆయన సందర్శించి, నిర్మాణ పనులును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టిడ్కో గృహాలను అన్ని వసతులతో నిర్మిస్తోందన్నారు. యలమంచిలిలో టిడ్కో గృహాల నిర్మాణం పూర్తి కావడంతో ఈ నెలాఖరుకు లబ్ధిదారులకు అందించేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరావు, అర్రెపు గుప్తా, కౌన్సిలర్లు ఆయన్ని కలిసి టిడ్కో గృహాల కోసం గత ప్రభుత్వంలో డిపాజిట్ కట్టించుకుని, ఇళ్లు మంజూరుకాని వారికి డిపాజిట్ వాపసుకు కృషి చేయాలని వినతి పత్రం ఇచ్చారు. ఎ3, ఎ4 బ్లాక్‌లను కూడా త్వరితగతిన పూర్తిచేసి, లబ్ధిదారులకు అందించాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దూది నరసింహమూర్తి, డాక్టర్ త్రినాథ్, మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, డీఈ వీరయ్య, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్‌కు వినతి పత్రం ఇస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ అర్రెపు గుప్తా

అనకాపల్లి రూరల్ : మండలంలోని సత్యనారాయణపురం టిట్కో గృహాలను రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ హౌసింగ్ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. నిర్ణీత వ్యవధిలో ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులకు ఏప్రిల్ మూడో వారానికి అందించేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులను సూచించారు. ఏప్రిల్, జూన్ మాసాల్లో ప్రభుత్వం నిర్దేశించిన లక్షా 50 వేల గృహాలను లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. అనకాపల్లి టిడ్కో ఎస్ఈ డి.నరసింహమూర్తి, జోన్ ఈఈ సుధాకర్, డీఈఈ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

నేటి నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు'

- 14 రోజులపాటు ఇంటింటికీ గృహసారథులు, కన్వీనర్లు
- విలేకరుల సమావేశంలో మంత్రి అమర్‌నాథ్

తుమ్మపాల: జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలను శుక్రవారం ప్రారంభించనున్నట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు. పట్టణంలోని రింగ్‌రోడ్డు వద్దనున్న క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ ఈనెల 20 వరకు 14 రోజులపాటు పార్టీ సమన్వయకర్తలు, గృహసారథులు ప్రతి ఇంటికీ వెళ్లి, ప్రజల్ని కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, గత టీడీపీ పాలనకు, ప్రస్తుత జగనన్న పాలనకు మధ్య తేడాను వివరిస్తారన్నారు. ఒక్కో ఇంటి వద్ద కనీసం ఐదు నుంచి పది నిముషాలు గడిపేలా ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఒక్కో సచివాలయానికి ముగ్గురు సచివాలయ కన్వీనర్లను నియమించామన్నారు. వారితోపాటు గృహసారథుల నియామకం జరిగిందన్నారు. రానున్న ఎన్నికలకు పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తున్నట్టు వెల్లడించారు. గడచిన నాలుగేళ్లలో ప్రతి కుటుంబానికి అందించిన సంక్షేమ లబ్ధిని, ఈ వ్యవస్థ ద్వారానే ఇంటింటికీ తిరిగి వివరిస్తామన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి అమర్‌నాథ్

యువకుల ప్రవర్తన సరికాదు

జాతి గర్వించదగ్గ గొప్ప నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో కొంతమంది యువకుల ప్రవర్తన దేశ నాయకుల పట్ల అవగాహన రాహిత్యాన్ని వెల్లడిస్తోందని మంత్రి అమర్‌నాథ్ అన్నారు. పట్టణంలో బుధవారం చోడవరం బస్టాప్ వద్ద జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం అధికారికంగా జరిగిందన్నారు. రాష్ట్ర మంత్రిగా తాను, జిల్లా కలెక్టర్, ఇతర పెద్దలు పాల్గొన్న కార్యక్రమంలో కొందరు యువకులు పలు రకాల స్లోగన్లు వినిపించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఒక రాజకీయ పార్టీకి చెందిన నినాదాలు దేశ నాయకులకు నివాళులర్పించే సమయంలో చేయడం జాతీయ నాయకులను అగౌరవపరచడమేనన్నారు. అలాంటి వారి పట్ల పోలీసుల క్రమశిక్షణ చర్యలు తప్పు కాదన్నారు. నినాదాలు చేసింది విద్యార్థులని తెలియడంతో వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, మందలించి వదిలేయాల్సిందిగా తానే స్వయంగా పోలీసులకు చెప్పినట్టు పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్, ఎంపీపీలు గొర్లి సూరిబాబు, కలగా లక్ష్మి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, కార్పొరేటర్ జాజుల ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

కలెక్టర్ దృష్టికి బధిరురాలి సమస్య



కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టికి రమణమ్మ అనారోగ్య సమస్యను తెలుపుతున్న అనురాధ

కె.కోటపాడు : గుల్లేపల్లి గ్రామానికి చెందిన జి.రమణమ్మ నరాల బలహీనత, వినికిడి సమస్యతో ఇబ్బందులు పడుతోంది. ఈమె అనారోగ్య సమస్యపై గతంలో పలుమార్లు సదరం క్యాంప్‌కు వెళ్లినా సర్టిఫికెట్ మంజూరు కాలేదు. గుల్లేపల్లి గ్రామానికి గురువారం వచ్చిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, జిల్లా కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి దృష్టికి రమణమ్మ సమస్యను జెడ్పీటీసీ ఈర్లె అనురాధ వివరించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ చౌడువాడ పీహెచ్‌సీ వైద్యాధికారిని పిలిచి, సదరంలో సర్టిఫికెట్ వచ్చేలా చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. సర్టిఫికెట్ వచ్చిన వెంటనే ఫించన్ మంజూరు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు భరోసా ఇచ్చారు.

యథావిధిగా పింఛన్ల పంపిణీ



శెట్టిపాలెంలో పింఛన్ల నగదు అందజేస్తున్న ఎంపీడీవో అరుణశ్రీ

మాకవరపాలెం: శెట్టిపాలెం సచివాలయ పరిధిలో నిలిచిన పింఛన్ల సొమ్మును పంపిణీ చేశారు. శెట్టిపాలెం, జడ్.గంగవరం, భీమబోయినపాలెం గ్రామాల్లో పింఛనుదారులకు పంపిణీ చేసేందుకు తీసుకెళ్తున్న రూ.16.15 లక్షలు సోమవారం సాయంత్రం దుంగలవానిపాలెం జంక్షన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకుపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎంపీడీవో అరుణశ్రీ ఈ విషయాన్ని కలెక్టర్‌కు నివేదించడంతో ప్రభుత్వం నగదును గురువారం మంజూరు చేసింది. దీంతో ఎంపీడీవో సమక్షంలో వలంటీర్లు లబ్ధిదారులకు పింఛన్ల నగదు పంపిణీ చేశారు. ఇదిలా ఉండగా నగదు చోరీపై క్రైం పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.


ఈపీడీసీఎల్ పరిధిలో సీజీఆర్ఎఫ్ సదస్సులు

వివరాలు వెల్లడించిన సీజీఆర్ఎఫ్ చైర్మన్ సత్యనారాయణ



దొండపర్తి (విశాఖ దక్షిణ): ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఏలూరు సర్కిళ్లలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సదస్సులు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) చైర్మన్, విశ్రాంత జడ్జి బి.సత్యనారాయణ వెల్లడించారు. ఈ నెల 10న విశాఖపట్నం జోన్–3లోను, 13న శ్రీకాకుళం జిల్లా పలాస సబ్ డివిజన్‌లోను, 18న విజయనగరం జిల్లా గజపతినగరం సబ్ డివిజన్‌లోను, 27న రాజమహేంద్రవరం కోరుకొండ సబ్ డివిజన్‌లోను, 28న ఏలూరులో గోపాలపురం సబ్ డివిజన్ కార్యాలయంలో సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే సదస్సుల్లో వినియోగదారులు నేరుగా పాల్గొని విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, హెచ్చుతగ్గులు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, పేరు మార్పిడి, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై సీజీఆర్ఎఫ్ కమిటీకి ఫిర్యాదులు చేయవచ్చని సూచించారు. అదేవిధంగా సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న సీజీఆర్ఎఫ్ కార్యాలయానికి వచ్చి లిఖిత పూర్వకంగా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యల వివరాలను పరిశీలించి, విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సదస్సుల్లో సీజీఆర్ఎఫ్ కమిటీ సభ్యులు ఎస్.హరిబాబు, పి.శ్రీనివాస్, డా.రాయసం సురేంద్రకుమార్ కూడా పాల్గొంటారని తెలిపారు.

ఐదుగురికి కారుణ్య నియామకాలు



పోస్టింగ్ ఆర్డర్లు అందజేస్తున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర

మహారాణిపేట : జిల్లా పరిషత్ కార్యాలయంలో ఐదుగురికి కారుణ్య నియామకాలు అందజేస్తూ చైర్‌పర్సన్ జె. సుభద్ర ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో తల్లిదండ్రులను పోగొట్టుకొని కుటుంబానికి ఎటువంటి ఆసరా లేక ఇబ్బంది పడుతున్న వారి కోసం నియామకాలు చేపట్టామన్నారు. జిల్లా పరిషత్ సీఈవో శ్రీరామ్మూర్తి తాను ఇచ్చిన ఆదేశాల మేరకు తక్కువ సమయంలో కారుణ్య నియామకాల ప్రక్రియను పూర్తి చేసి సహకరించారని చైర్‌పర్సన్ కొనియాడారు.

విద్యార్థి వారీగా అభ్యసన తీరు పరిశీలన



విద్యార్థుల అభ్యసన స్థాయిని పరీక్షిస్తున్న సమగ్ర శిక్ష అధికారి లక్ష్మి

- ఉపాధ్యాయులకు సమగ్ర శిక్ష అధికారి సూచన

చోడవరం రూరల్ : విద్యార్థుల వారీగా వ్యక్తిగత అభ్యసన స్థాయిని ఎప్పటికప్పుడు బేరీజు వేయాలని అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష అకడమిక్ మోనటరింగ్ అధికారి లక్ష్మి సంబంధిత ఉపాధ్యాయులను సూచించారు. గురువారం మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలలను సందర్శించి, 3, 4, 5 తరగతుల విద్యార్థుల అభ్యసన తీరును, ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాలను పరిశీలించారు. రాగి జావ పంపిణీ, మధ్యాహ్న భోజన పదార్థాలను రుచి చూశారు.

మండలంలోని అంభేరుపురం, గజపతినగరం, వెంకన్నపాలెం గ్రామాల్లోని పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో అమలవుతున్న టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రారంభ, అంత్య పరీక్ష నమోదులో వ్యత్యాసాలను విద్యార్థుల వారీగా పరిశీలించారు. అంభేరుపురం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న రాగి జావ నాణ్యత, రుచిని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. వెంకన్నపాలెం పాఠశాలలో మధ్యాహ్న భోజన పదార్థాలను రుచి చూశారు.







ఆరోగ్యమే మహాభాగ్యం



- మారుతున్న జీవనశైలితో వ్యాధుల దాడి
- రోజూ వ్యాయామంతో రోగాలు దూరం

నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

మహారాణిపేట: ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. పూర్వ కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అనేక విధానాలను పాటించే వారు. ప్రతి ఆచారం వెనుక ఆరోగ్యదాయక క్రియ దాగి ఉండేది. తాత, ముత్తాతల నుంచి వస్తున్న సంప్రదాయ పద్ధతులు క్రమంగా కనుమరుగవుతున్నాయి. మారుతున్న ఆహారపు అలవాట్లు.. శారీరక శ్రమ లేకపోవడం.. పని ఒత్తిడి.. వెరసి చిన్న వయసులోనే రోగాల బారిన పడుతున్నాం. మూడు పదుల వయసులోనే మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు చుట్టుముట్టడంతో గుండె, కిడ్నీ, లివర్, కంటి సంబంధిత వ్యాధులు వస్తున్నాయి. దీనికి తోడు కోవిడ్ 19 వంటి మహమ్మారులు దాడి చేస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఆరోగ్యకర జీవన విధానంపై అవగాహన అవసరం ఏర్పడింది. కోవిడ్ తర్వాత ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏటా ఏప్రిల్ 7వ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చింది. అందులో భాగంగానే ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. ఈ సంవత్సరం 'అందరికీ ఆరోగ్యం' అనే ఇతివృత్తంతో 75 వసంతాల ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

మన ఆరోగ్యం.. మన చేతుల్లోనే..

మన ఆరోగ్యం.. మన బాధ్యత. మన ఆరోగ్యాన్ని రక్షించడం కోసం ఎవరో వచ్చి.. ఏదో చేయరు. ఆరోగ్య సంరక్షణలో కీలకమైంది మన జీవనశైలి. పౌష్టికాహారం, బరువు అదుపు, క్రమం తప్పని వ్యాయామం, మానసిక ప్రశాంతత ఉంటే చాలు మన ఆరోగ్యం మన చేతుల్లో ఉన్నట్లే. డబ్బున్నా లేకున్నా, ఎవరైనా.. ఎక్కడైనా మంచి జీవనశైలితో సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. జబ్బుల బారిన పడకుండా హాయిగా, ఆనందంగా జీవించొచ్చు. ఇటీవల కాలంలో మళ్లీ కొవిడ్ కేసులు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో స్వీయ నియంత్రణ అవసరం.

వ్యాయామంతో మేలు

నేటి పోటీ ప్రపంచంలో ఉరుకులు, పరుగులతో దినచర్య ప్రారంభమవుతోంది. ఉద్యోగం, వ్యాపారం, ఇతర వ్యాపకాల దృష్ట్యా రాత్రి ఇంటికి ఆలస్యంగా చేరుతున్న వాళ్లే అధికం. కొందరు మిత్రులతో పార్టీలంటూ అర్ధరాత్రి వరకు నిద్రపోవడం లేదు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. వేకువ జామున నిద్ర లేచి కొంత సమయం నడవడం శ్రేయస్కరం. చిన్నతనం నుంచి పిల్లలను ఉదయాన్నే నిద్ర లేపి వ్యాయామం, ధ్యానం చేయించడం అలవాటు చేయాలి. క్రమం తప్పకుండా చేయిస్తే మంచి ఫలితాలు ఉంటాయి.

వైద్యారోగ్యానికి ప్రాధాన్యం

పటిష్టమైన విద్య, వైద్య రంగాలు అభివృద్ధికి మూల స్తంభాలు. ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం.. ఈ దిశగా ప్రజలందరికీ నాణ్యమైన సత్వర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. వైద్యులు, సిబ్బంది పోస్టులు ఖాళీలు లేకుండా ఎప్పటికప్పుడు భర్తీ చేస్తోంది. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తోంది. 3,255 వ్యాధులకు చికిత్స అందిస్తూ రోగులకు అండగా నిలుస్తోంది. కొత్తగా వైద్య కళాశాలలు నిర్మిస్తోంది. దేశంలోనే వినూత్నంగా ఫ్యామిలీ డాక్టర్ విధానానికి శ్రీకారం చుట్టింది. ఇలా ఎన్నో పథకాలను అమలు చేస్తూ.. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

హెల్త్ చెకప్ తప్పనిసరి



వైద్య, ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. పేదలకు వైద్య సేవలందించడంలో ముందుంది. ప్రతి ఒక్కరూ ఆహార నియామలు పాటించాలి. కొన్ని అలవాట్లకు దూరంగా ఉండాలి. వయసు పైబడిన వారు రెగ్యులర్‌గా హెల్త్ చెకప్ చేసుకోవాలి.

– డాక్టర్ రాధాకృష్ణ, డిప్యూటీ సూపరింటెండెంట్, కేజీహెచ్

నాణ్యతా ప్రమాణాలతో ఉపాధి హామీ పనులు

- తారువలో పరిశీలించిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



తారువలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి: ఉపాధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పక్కాగా పాటించాలని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని తారువలో ఉపాధి పనులను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తారువ-ఎం. అలమండ తారురోడ్డు నుంచి సమీప అక్కునాయుడు కల్లాలకు రూ. 4.70 లక్షలతో నిర్మిస్తున్న మట్టిరోడ్డు పనులను పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. రైతుల పొలాలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా సర్వేయర్ కొలతల ఆధారంగా మాత్రమే రోడ్డు నిర్మించాలని సూచించారు. దేవరాపల్లి మండలంలో రూ.12 కోట్లతో చేపట్టిన 220 పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. పని అడిగిన ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలన్నారు. వైఎస్సార్‌సీపీ మహిళా జిల్లా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ, ఫీల్డ్ అసిస్టెంట్ రమణమ్మ, సచివాలయ ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

అత్యవసర మౌలిక వసతులు కల్పిస్తాం : కలెక్టరు

కె.కోటపాడు: మండలంలోని చౌడువాడ పీహెచ్‌సీని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రూ.1.67 కోట్లతో నిర్మించామని, ఇంకా కొంత మొత్తం నిధులు మంజూరు కాకపోవడంతో మౌలిక వసతుల కల్పనలో జాప్యమవుతుందని కలెక్టర్ దృష్టికి ఆయన తీసుకెళ్లారు. ఈ మేరకు ఆస్పత్రిలో అత్యవసరంగా ఉండాల్సిన మౌలిక వసతులు ఏమిటని వైద్యాధికారి సుబ్రహ్మణ్యాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వాటి వివరాలు తెలియజేస్తే వెంటనే చర్యలు తీసుకోనున్నట్లు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్ మోహన్, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్, ఎంపీహెచ్ఇవో కె.వి.రాజశేఖర్ పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్ట్



పోలీసులు అరెస్టు చేసిన రూపేష్‌కుమార్

చింతపల్లి: గూడెంకొత్తవీధి మండలంలోని పెదవలస పంచాయతీ చాపరాతి పాలెంలో ఇటీవల జరిగిన హత్యకేసుకు సంబంధించి నిందితుడు రూపేష్‌కుమార్‌ను అరెస్ట్ చేశామని అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ గురువారం తెలిపారు. ఈ నెల 3వ తేదీన వరుసకు అన్నయ్య అయిన సంతోష్‌కుమార్‌ను లావాదేవీల విషయంలో గొడవ పడి గొడ్డలితో నరికి హత్య చేసిన సంగతి తెలిసిందే. ఘటనపై జీకేవీధి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఉత్తరప్రదేశ్ నుంచి ఎయిర్‌టెల్ టవర్ నిర్మాణ పనులకు సంబంధించి 11 మంది కార్మికులు ఈ ప్రాంతానికి వచ్చారని వివిధ గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్న వీరు గత నెల 26న చాపరాతిపాలెం చేరుకున్నారన్నారు. ఈ నెల 2న నగదు విషయంలో రూపేష్‌కుమార్‌కు సంతోష్‌కుమార్‌కు మధ్య వివాదం జరగడంతో సంతోష్‌కుమార్‌ను రూపేష్‌కుమార్ గొడ్డలితో నరికి హత్య చేశాడని అదనపు ఎస్పీ తెలిపారు. అనంతరం ఉత్తరప్రదేశ్ పారిపోయేందుకు పెదవలస వద్ద వేచి వున్న నిందితుడిని పట్టుకున్నామన్నారు. అతని వద్ద హత్యకు ఉపయోగించిన గొడ్డలిని స్వాధీనం చేసుకున్నామన్నారు. సమావేశంలో జీకేవీధి సీఐ అశోక్ కుమార్, ఎస్ఐ అప్పల నూరి పాల్గొన్నారు.




అందరికీ ప్రభుత్వ పథకాలు అందించండి

- కన్నంపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



కన్నంపాలెంలో ప్రజలతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: ఎన్నికల కోడ్ ఎత్తివేతతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పునః ప్రారంభమైంది. ఇందులో భాగంగా చోడవరం మండలం కన్నంపాలెంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చురుగ్గా పాల్గొన్నారు. గురువారం ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్ల పనితీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అర్హతే కొలమానంగా పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామన్నారు. గ్రామంలో సీసీరోడ్లు, కాలువల నిర్మాణం చేపట్టాలని వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు కోరారు. వీటికి నిధులు మంజూరు చేస్తామని ధర్మశ్రీ హామీ ఇచ్చారు. ప్రతీ సచివాలయ పరిధిలో అభివృద్ధి పనుల కోసం రూ.20 లక్షలు కేటాయిస్తున్నామని, వాటితో అత్యవసర, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అనంతరం సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో సమీక్షించారు. పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పథకాలను ప్రజలకు చేరవేయడంలో వలంటీర్లు మరింత చురుకైన పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపీపీ గాడి కాసు, తహసీల్దార్ తిరుమలబాబు, ఎంపీడీవో చైతన్య, పంచాయతీ డీఈఈ ప్రసాద్, హౌసింగ్ ఏఈ రమణమూర్తి, వైస్ ఎంపీపీ బుద్ద గంగరాజు, సర్పంచ్‌లు పోతల జానకీప్రసాద్, మూడెడ్ల శంకరరావు, గాడి అప్పారావు, మండలాధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ పాల్గొన్నారు.



Acute Myocardial Infarction in Young Individuals

Coronary artery disease (CAD) is an emerging health problem in India; various risk factors contribute to the increased prevalence of CAD in different age groups. Cardiovascular diseases (CVDs) and its complications account for approximately 12 million deaths annually in the Indian subcontinent. As per 2014 statistics by the World Health Organization, 26% of total mortality in India is contributed by CVD. Mortality due to CAD is higher in South India. The mean age for the first presentation of acute myocardial infarction (MI) in Indians is 53 years.

Studies carried out in India, and other places suggest that Asians in general and Indians in particular are at an increased risk of MI at a younger age (<40 years).[4] Heart diseases are rising in Asian Indians and present 5–10 years earlier than in other populations around the world.

Certain risk factors such as family history, obesity, dyslipidemia, and use of tobacco products, are more potent predictors of outcomes in the young than in their older counterparts. Family history of Premature CAD is an important risk factor for young CAD. It stresses the role of genes in the etiology of young CAD. Studies have shown that person with positive family history of PCAD tends to have severe coronary atherosclerosis and is a very strong predictor of future acute coronary event.

Tobacco smoking is an important independent risk factor for CAD in young adults. The risk of CAD begins to decline within months of smoking cessation and disappears within 3–5 years. A few studies have estimated smoking prevalence at 28.5%–30% in Indians living in India. Current smoking of >10 cigarettes or beedi a day is associated with a 6.7-fold increase in the risk of MI.

Indians are genetically prone to develop type-2 diabetes mellitus due to insulin resistance. Hyper insulinemia in these patients accelerates the atherosclerotic process in the coronary arteries. Diabetes is second only to CAD as a health burden in India. During the past decade, the number of people with diabetes in India increased from 32 million to 50 million, and this figure may reach 87 million by 2030. Hyperinsulinemia, insulin resistance, and higher rate of prevalence of metabolic syndrome in people with type-2 diabetes were attributed to high risk for MI in South Asians.

Dyslipidemia is defined as total cholesterol (TC) >200 mg/dl, low-density lipoprotein (LDL) >100 mg/dl, triglycerides (TG) >150 mg/dl, high-density lipoprotein (HDL) <40 mg/dl, according to the NCEP-ATP3 guidelines.[39] An elevated level of TC is the strongest risk factor for CAD. Obesity is a well-established risk factor for CAD, particularly in urban India.

Prevention and control of premature cardiovascular diseases in India need urgent control of these factors. Smoking turned out to be the major risk factor which needs strict prevention. Target oriented control of hypertension, obesity, lipid levels, and glycemia are required. An usual physical activity of 30 mins per day of moderate physical activity for 5 days a week is recommended along with target oriented control of risk factors.

Dr. Chakradhar Pedada
MBBS, MD, DM
Consultant Cardiologist
APOLLO HOSPITALS
Health City, Visakhapatnam

పిడుగు పాటుకు ఆవు మృతి



మృతి చెందిన పాడి ఆవు

రావికమతం : పిడుగు పడి కొత్తకోట గ్రామానికి చెందిన వెల్లంకి రాజు అనే రైతుకు చెందిన పాడి ఆవు గురువారం మృతి చెందింది. సాయంత్రం ఈదురు గాలులు ఉరుములు పిడుగులతో కూడిన వర్షం కురిసింది. అదే సమయంలో తోలుకు వస్తున్న ఆవుల మందలో రూ.50 వేల విలువ చేసే పాడి ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. జీవనోపాధి ఇస్తోన్న ఆవు మృతి చెందడంతో ఆ కుటుంబం అక్కడికి చేరుకుని విలపించడం పలువురిని కంట తడి పెట్టించింది.



రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి



రైలు నుంచి జారి పడి మృతి చెందిన కోరాడ అచ్యుతరావు

కోటవురట్ల: బయ్యవరం–నరసింగబిల్లి రైల్వే స్టేషన్ల మధ్య రైలు నుంచి జారి పడి గాయపడి ప్రయాణికుడు మృతి చెందాడు. తుని రైల్వే ఎస్ఐ షేక్ అబ్దుల్ మారూఫ్ అందించిన వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లా కనపాక గ్రామానికి చెందిన కోరాడ అచ్యుతరావు (51) తమ సహచరులతో కలిసి హైదరాబాద్‌కు టైల్స్ అమర్చే పనిని చేయడానికి ముంబై వైపు వెళుతున్న ఎల్‌టీడీ ఎక్స్‌ప్రెస్ రైలులో వెళుతూ మార్గమధ్యలో ఇక్కడ జారి కిందపడి గాయపడ్డాడు. కొన ఊపిరితో ఉండగా 108 వాహనంలో అనకాపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడంతో అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం జరిపించి బంధువులకు అప్పగించారు. ముందుగా మృతుని వివరాలు తెలియకపోవడంతో దర్యాప్తు చేయగా వివరాలు వెల్లడయ్యాయని ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేశామన్నారు.

గంజాయి కేసులో పరారైన వ్యక్తి అరెస్టు




సీఐ తాతారావు

దేవరాపల్లి : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గతేడాది జూన్ ఒకటో తేదీన నమోదైన గంజాయి కేసులో పరారైన నిందితుడిని గురువారం అరెస్టు చేసినట్టు సీఐ ఎస్. తాతారావు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం సాయంత్రం ఆయన వెల్లడించారు. శ్రీరాంపురం జంక్షన్ వద్ద 556 కేజీల గంజాయితో బొలెరో వాహనం, రెండు బైక్‌లను సీజ్ చేసి, ఇద్దరి వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. ఈ కేసులో నలుగురు పరారవగా, ఇటీవల ఒకరిని అరెస్టు చేశామని, తాజాగా ఐదో నిందితుడిగా ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం సోమాలి బొడ్డపుట్టుకు చెందిన సీదిరి బాలకృష్ణను దేవరాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అదుపులోకి తీసుకున్నామని వివరించారు. చోడవరం కోర్టులో నిందితుడిని హాజరుపరచగా రిమాండ్ విధించారని తెలిపారు. ఇదే కేసులో పరారీలో ఉన్న మరో ఇద్దరిని కూడా త్వరలోనే పట్టుకుంటామన్నారు. కొన్ని నెలలుగా పరారీలో ఉన్న నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ డి.నాగేంద్ర, పోలీస్ సిబ్బందిని సీఐ అభినందించారు.

వీఆర్‌కు అనకాపల్లి పట్టణ ఎస్ఐ

అనకాపల్లిటౌన్ : పట్టణ ఎస్ఐ దివాకర్‌ను ఇన్‌చార్జి డీఎస్పీ మళ్ల మహేష్ వీఆర్‌కు ఎటాచ్ చేశారు. వివరాలిలా ఉన్నాయి. స్థానిక డీవీఎన్ కళాశాలలో బుధవారం వీరంగం సృష్టించిన పట్టణ ఎస్ఐ దివాకర్‌పై డీఎస్పీ మళ్ల మహేష్‌కు దాడి విద్యాసంస్థల చైర్మన్ రత్నాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐని వీఆర్‌కు తరలించినట్టు డీఎస్పీ చెప్పారు.





క్లుప్తంగా

హిందీ పరీక్ష ప్రశాంతం

తుమ్మపాల : జిల్లాలో గురువారం జరిగిన పదవ తరగతి హిందీ పరీక్షకు 22,119 మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు 22,174 మందిలో 22,064 మంది, ప్రైవేటు విద్యార్థులు 68 మందిలో 55 మంది హాజరయ్యారని, మొత్తం 123 మంది పరీక్షకు గైర్హాజరైనట్లు వెల్లడించారు. కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిశీలకులు 3 కేంద్రాలను, డీఈవో బృందం 6, తనిఖీ బృందాలు 28 కేంద్రాలను సందర్శించినట్లు తెలిపారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదన్నారు.

వ్యాయామం, యోగాసనాలపై శిక్షణ

అనకాపల్లిటౌన్ : మండలంలోని కోడూరు ఆరోగ్యధాత్రి ఆయుర్వేద పరిశోధనా సంస్థలో ఈ నెల 15 నుంచి 21 వరకు సులువైన సూక్ష్మ వ్యాయామం నుంచి అతి క్లిష్టమైన ఆసనాలపై యోగా శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ సభ్యులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శిక్షణపై ఆసక్తి గల వారు 8519970966, 93813 41454లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. డిపాజిట్‌గా రూ.వెయ్యి చెల్లించాలని, శిక్షణ పూర్తయిన తర్వాత డిపాజిట్ వాపసు ఇవ్వనున్నట్టు వెల్లడించారు.

పీడీఎఫ్ బియ్యం తరలిస్తున్న డ్రైవర్‌పై కేసు

అనకాపల్లిటౌన్: బవులవాడ గ్రామంలో ఆటోలో పీడీఎఫ్ బియ్యం తరలిస్తున్న డ్రైవర్ విశ్వేశ్వరరావుపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్‌ఐ సీహెచ్.నర్సింగరావు చెప్పారు. వివరాలివి. బవులవాడలో ఆటోలో 900 కేజీల పీడీఎఫ్ బియ్యం ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తుండగా అనకాపల్లి విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. ఈ మేరకు విజిలెన్స్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డ్రైవర్ విశ్వేశ్వరరావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ చెప్పారు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్ : ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా గురువారం 437 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 411 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ(9441108144)ని సంప్రదించవచ్చు.

అనకాపల్లి సినిమాలు

మీటర్	రాజా
రంగమార్తాండ	సత్యనారాయణస్క్రీన్-1
డూంజియన్స్ అండ్ డ్రాగన్స్	సత్యనారాయణస్క్రీన్-2
రావణాసుర	షిర్డిసాయి
దసరా	పర్తిసాయి
భూతవైద్యుడు టిపోప్స్ ఎక్సర్సిస్ట్	వెంకటేశ్వర
రావణాసుర	శ్రీసత్య
దాస్ కా ధమ్కీ	రామచంద్ర

పేదింటి ఆరోగ్యానికి జగనన్న భరోసా

అనకాపల్లిటౌన్ : ఫ్యామిలీ డాక్టర్‌తో వైద్యం పల్లె ముంగిటకు చేరింది. గ్రామీణులకు వైద్యసేవలందించాలనే దిశగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పం నెరవేరింది. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందక ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న తరుణంలో ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను అమల్లోకి తెచ్చింది. దీంతో పల్లెవాసుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

ఆరోగ్య గ్రామీణం

ఏజెన్సీలోనే కాకుండా మైదాన ప్రాంతాల్లో కూడా చాలా గ్రామాల్లో సరైన వైద్య సదుపాయాల్లేక మార్గ మధ్యలోనే ప్రాణాలు కోల్పోయిన సంఘటనలెన్నో. డోలీ మోతల తిప్పల గురించైతే వర్ణనాతీతం. ఇలాంటి ఘటనల గురించి విని చలించిపోయారేమో.. సీఎం జగన్ ఫ్యామిలీ డాక్టర్‌కు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇక మీదట నెలలో కనీసం రెండు రోజులు ఎంబీబీఎస్ డాక్టర్ గ్రామానికి రానున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఆరోగ్యంపై ఆరా తీయనున్నారు. మంచానపడ్డ రోగులకు వారింటి వద్దే వైద్యం అందించనున్నారు.

మండలంలో 26 సెంటర్లు

ఫ్యామిలీ డాక్టర్ విధానం అభివృద్ధి చెందిన కొన్ని దేశాల్లో మాత్రమే ఉంది. అది కూడా భారీగా డబ్బులు బీమా రూపంలో చెల్లించక తప్పని స్థితి. సీఎం జగన్ మాత్రం సమయానికి వైద్యం అందక, ముందుగా వ్యాధి నిర్ధారణ చేసే పరిస్థితి లేక ఏ ఒక్కరూ చనిపోరాదనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మండలంలోని 32 పంచాయతీల పరిధిలోని 26 సచివాలయాల్లో రెండు చోట్ల ఫ్యామిలీ డాక్టర్ సెంటర్లు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చాయి. మిగిలిన 24 సెంటర్లు కూడా తుదిమెరుగులు దిద్దుకుంటున్నాయి. ఎలక్ట్రికల్ పనులు మినహా మిగిలిన పనులు పూర్తయ్యాయి.



తుదిదశకు చేరుకున్న తారకరామారావుకాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ఒక్కో సెంటర్లో వైద్యులతోపాటు 9 మంది వైద్య సిబ్బంది సేవలు అందించనున్నారు. దీంతో మండల జనాభా మండలంలో లక్ష జనాభాకు మరో 24 సెంటర్ల తుదిమెరుగులు దిద్దుకుంటున్నాయి.ఈ సెంటర్లలో ఎలక్ట్రికల్ పనులు మినహా అన్ని పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

వైద్యసేవలిలా..

ఒక్కో సెంటర్‌లో వైద్యునితోపాటు 9 మంది వైద్యసిబ్బందిని నియమించారు. వీరు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆ కేంద్రాల్లోనే వైద్య సేవలందించనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు గ్రామాల్లోకి వెళ్లి, రోగుల ఇంటి వద్దే వైద్య సేవలందిస్తారు. మంచానపడ్డ రోగుల చికిత్సకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. రోగి పరిస్థితి మరీ విషమిస్తే వైద్యసిబ్బంది సహాయంతో జిల్లా వైద్యాలయాలకు తరలిస్తారు.

67 వ్యాధులకు చికిత్సతోపాటు, ఉచిత మందులు అందిస్తారు. కొంతమంది రోగులకు సెల్‌ఫోన్‌లో వర్చువల్ విధానం ద్వారా కూడా వైద్యం అందిస్తారు. స్థానికంగా ప్రాథమిక రోగ నిర్ధారణకు 14 రకాల పరీక్షలకు అవసరమైన ఏర్పాట్లు కూడా చేశారు.



ప్రారంభానికి సిద్ధంగా కొత్తతలారివానిపాలెం ఆరోగ్య కేంద్రం

ఉరుకులు పరుగులకు చెక్

ప్రజల చెంతకే వైద్యం పేరుతో సీఎం జగన్ అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ ట్రయల్ రన్‌లోనే ప్రజల ఆదరణ చూరగొంది. ఇపుడు పూర్తి స్థాయిలో అమల్లోకి తీసుకురావడంపై గ్రామీణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో చిన్న చిన్న రోగాలకు కూడా భయాందోళనతో పట్టణానికి పరుగులు తీసేవారు. అలాంటి వెతలకు ఇపుడు చెక్ పడనుంది.

మంచానపడ్డ రోగులకు వరం



చిన్నపాటి జ్వరం వచ్చినా గతంలో పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి పరుగులెత్తేవాళ్లం. సీఎం జగనన్న పుణ్యమా అని మా ఊర్లోకే డాక్టర్లు వస్తున్నారు. ఇంటింటికీ సిబ్బంది వచ్చి, మా ఆరోగ్యాన్ని ఆరా తీస్తున్నారు. సినిమాల్లో చూసేవాళ్లం.. పెద్దపెద్ద వాళ్లింటికి ఫ్యామిలీ డాక్టర్ రావడం. ఇపుడు ఫ్యామిలీ డాక్టర్ మా ఇళ్ల వద్దకే వస్తున్నారు. మంచానపడ్డ రోగులకైతే ఇది నిజంగా వరం.

– ఎస్.నీలిమ, అక్కిరెడ్డిపాలెం

వైద్యసిబ్బంది నియామకం పూర్తి



ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని సచివాలయాల పరిధిలో అవసరమైన మేరకు వైద్యాధికారులతో పాటు, వైద్య సిబ్బందిని కూడా నియమించాం. 26 సచివాలయాల పరిధిలోనూ ఫ్యామిలీ డాక్టర్ విధానం పూర్తి స్థాయిలో అమలవుతుంది. ఈ సెంటర్ల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతుంది. దీంతో పట్టణంలో ప్రభుత్వాస్పత్రులకు రోగుల తాకిడి తగ్గుతుంది.

– డాక్టర్ ఎ.హేమంత్, డీఎంహెచ్‌వో, అనకాపల్లి

అన్నయ్యల సాయంతో.. టెన్త్ పరీక్షలకు



నరసింగబిల్లి హైస్కూల్ నుంచి పరీక్ష రాసి అన్నయ్యల సాయంతో బయటకు వస్తున్న దివ్యాంగ విద్యార్థి గొంతిన గుణశేఖర్

కశింకోట : అన్నల అండతో దివ్యాంగ విద్యార్థి టెన్త్ పరీక్షలు రాస్తున్నారు. మండలంలోని నరసింగబిల్లిలో ఈ దృశ్యం గురువారం సాక్షికి చిక్కింది. ఏనుగుతుని గ్రామానికి చెందిన గొంతిన గుణశేఖర్ అనే దివ్యాంగ విద్యార్థి నరసింగబిల్లి హైస్కూలులో టెన్త్ పరీక్షలు రాస్తున్నారు. కొంత కాలం క్రితం వ్యాధిగ్రస్తుడై పలుచోట్ల వైద్యం చేయించినా కాళ్లు బాగుపడక, నడవలేని పరిస్థితికి చేరుకున్నాడు. దీంతో పదో తరగతి పరీక్షలు రాస్తున్న గుణశేఖర్‌ను సోదరులు బైక్‌పై పరీక్షా కేంద్రం వద్దకు తీసుకొచ్చారు. పరీక్ష కేంద్రం లోపలికి బైక్ అనుమతి లేకపోవడంతో చెరో పక్కన సోదరులు నిలిచి, చేయూతనిచ్చి తీసుకెళ్లారు. సహాయకుడు లేకుండా పరీక్ష పేపర్ స్వయంగానే రాస్తున్నారు. రాసిన తర్వాత పరీక్షా గది నుంచి రోడ్డు వరకు అన్నలు మళ్లీ ఆసరాగా ఉండి రోడ్డు వరకు తీసుకొచ్చి, అనంతరం బైక్ ఎక్కించి ఇంటికి బయల్దేరుతున్నారు. తన అన్నల సాయం వల్లే పరీక్షలు రాయగలుగుతున్నానని గుణశేఖర్ 'సాక్షి'కి తెలిపారు.

నేటి నుంచి 'మా నమ్మకం నువ్వే జగన్'

అనకాపల్లిటౌన్ : 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 80, 81వ వార్డుల్లో గురువారం జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 7 నుంచి జరిగే కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు తమకు కేటాయించిన ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమగ్రంగా వివరించాలని సూచించారు. వారి నుంచి 82960 82960కు ఫోన్ చేయించి మా నమ్మకం నువ్వే జగన్ అంటూ వారితో మాట్లాడించాల్సిందిగా పేర్కొన్నారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ, వార్డు ఇన్‌ఛార్జి కొణతాల భాస్కరరావు, మాజీ కౌన్సిలర్ కొణతాల మురళీకృష్ణ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ శిలపరశెట్టి బాబీ, పార్టీ నేతలు కొణతాల సత్యనారాయణ, పీలా శ్యాం, కర్రి శ్రీమన్నారాయణ, దాడి ఈశ్వరరావు, డి.వి.నరసింహారావు, పొలిమేర శివ అప్పారావు, పెంటకోట సన్యాసినాయుడు, పెంటకోట నాయుడు, కర్రి మోదినాయుడు, పొలిమేర నాయుడు, విల్లూరి ప్రసాద్, కోరిబిల్లి ఆరుద్ర, మద్దెల భీమేష్, బుద్ద జగన్, కాండ్రేగుల రాము, దాడి త్రినాథ్, పెట్ల నాగేశ్వరరావు, విల్లూరి శేఖర్, కోటిపల్లి శ్రీను, బుద్ధ శేఖర్, వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రత్నాకర్

నేడు తుమ్మపాలలో 'జగనన్నే మా భవిష్యత్తు'

మండలంలోని తుమ్మపాల గ్రామంలో శుక్రవారం ఉదయం 7 గంటలకు జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఎంపీపీ గొర్లి సూరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటీశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ హాజరుకానున్నట్టు పేర్కొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం నేడు

తుమ్మపాల గ్రామం సచివాలయం-3 పరిధిలో ఉదయం 8 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్ నిర్వహించనున్నట్లు ఎంపీపీ గొర్లి సూరిబాబు తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

మా నమ్మకం నువ్వే జగన్ విజయవంతానికి కృషి

అనకాపల్లి రూరల్: శుక్రవారం నుంచి ప్రారంభంకానున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నూరు శాతం విజయవంతం చేయాలని ఎంపీపీ గొర్లి సూరిబాబు సూచించారు. గురువారం మండలంలోని కోడూరు, సీహెచ్‌ఎన్ అగ్రహారం, రేబాక, శంకరం, గొలగాం, అక్కిరెడ్డిపాలెం, మారేడుపూడి, గోపాలపురం సచివాలయాల పరిధిలో వున్న కన్వీనర్లు, గృహ సారథులతో ఎంపీపీ కార్యాలయంలో ఆయన సమావేశమయ్యారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు శానాపతి లక్ష్మీ శ్రీనివాస్, కొల్లిమల్ల గోవిందరావు, కోరుకొండ అర్జున్, సన్యాసమ్మ, మంత్రి సత్యనారాయణ, జెర్రిపోతుల లక్ష్మి, బంటు ఏడుకొండలు, పుసుపులేటి లక్ష్మి, రామకృష్ణ, గొంతిన షాజవతి, అప్పలనాయుడు, సెలపరెడ్డి నాగ నర్సింగరావు, నారపల్లి ప్రసాద్, అప్పలరాజు, ధనలక్ష్మి, సాలపు కనక సన్యాసిరావు, ఈగల కృష్ణమూర్తి, ఈగల రామునాయుడు, పి.రామశంకర్ పాల్గొన్నారు.



కన్వీనర్లు, గృహసారథుల సమావేశంలో స్టిక్కర్ ప్రదర్శిస్తున్న ఎంపీపీ గొర్లి సూరిబాబు

టైలరింగ్, బ్యూటీపార్లర్ నిర్వహణపై ఉచిత శిక్షణ

అనకాపల్లిటౌన్ : ప్రతి ఒక్కరూ ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలని భారతీయ స్టేట్ బ్యాంకు(ఎస్‌బీఐ) రీజనల్ మేనేజర్ బి.సత్యానంద్ అన్నారు. స్థానిక ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ(ఆర్‌ఎస్‌టీఐ) కార్యాలయంలో మహిళలకు టైలరింగ్, బ్యూటీపార్లర్ మేనేజ్‌మెంట్ శిక్షణను గురువారం ఆయన ప్రారంభించారు. మహిళలు ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాలకు ఆర్థిక ఆసరాగా నిలవాలని కోరారు. బ్యాంకులు ఇచ్చే రుణాలు సద్వినియోగం చేసుకుని, ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని, ప్రమాద బీమా తదితర పథకాలపై వివరించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ బి.విజయకుమార్, డిప్యూటీ మేనేజర్ రామలక్ష్మి, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



శిక్షణను ప్రారంభిస్తున్న సత్యానంద్

ఎంపీ నిధులతో నాయీబ్రాహ్మణ భవనం

అనకాపల్లిటౌన్ : అనకాపల్లి కేంద్రంగా నాయీబ్రాహ్మణ సేవా సంఘం, జిల్లా వాయిద్య కళాకారుల సంఘం నూతన భవన నిర్మాణానికి ఎంపీ బీవీ సత్యవతి రూ.20 లక్షలు మంజూరు చేయడం శుభపరిణామమని సంఘాల అధ్యక్షుడు పి.వరప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే టెండర్ ద్వారా పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు.

ధర తగ్గిన టమాటా

కశింకోట : స్థానిక వారపు సంతలో గురువారం టమాటా ధర తగ్గింది. గత వారం కిలో రూ.20 ఉండగా, ఈ వారం రూ.15కు విక్రయాలు సాగాయి. ఉల్లిపాయలు, బంగాళాదుంపలు రూ.20, వంకాయ, క్యాబేజీ రూ.30, క్యారెట్, బీట్‌రూట్, దొండకాయ రూ.40, బెండకాయ, కాకరకాయ రూ.60, క్యాప్సికం రూ.80కి అమ్మకాలు జరిగాయి.

న్యాయవాదులకు రక్షణ కల్పించాలి

అనకాపల్లిటౌన్ : న్యాయవాదులకు రక్షణ కల్పించేలా పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఇటీవల ఢిల్లీలో న్యాయవాదిపై జరిగిన హత్యను ఖండిస్తూ గురువారం న్యాయ సముదాయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయం కోసం కృషి చేసేవారిపై దాడులు సరికాదన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి దివాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిరాం, న్యాయవాదులు కె.వి.రమణయ్య, శ్రీనివాస్, గోవింద్, రామారావు, సురేష్ పాల్గొన్నారు.



న్యాయ సముదాయం ముందు న్యాయవాదుల నిరసన

బీజేపీ ఆవిర్భావ వేడుకలు

అనకాపల్లిటౌన్ : స్థానిక చదువులవారివీధిలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలు గురువారం జరిగాయి. పార్టీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు పార్టీ కార్యాలయంలో, వేల్పులవీధిలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టినప్పటి నుంచి దేశంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని రావడం జరిగిందన్నారు. మరో పదేళ్లు పీఎంగా మోడీ పాలన కావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు చదరం నాగేశ్వరరావు, కర్రి రామకృష్ణ, నర్సింగరావు, ఉడా రమేష్, నాగమణి పాల్గొన్నారు.



వేల్పులవీధిలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న ద్వారపురెడ్డి పరమేశ్వరరావు

కశింకోట : కశింకోటలోని ఎస్‌బీఐ బ్యాంకు, తాళ్లపాలెం గ్రామాల్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలను ఆవిష్కరించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో పార్టీ రాష్ట్ర నాయకుడు పొన్నగంటి అప్పారావు, జిల్లా కోశాధికారి ఎంఎం నాయుడు, పార్టీ నాయకులు తిరుచోళ్ల రామకృష్ణ, జనపరెడ్డి హరనాథ్, నడిపల్లి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఉపాధి పనులు నిర్వహించాలి

సబ్బవరం: ఉపాధి హామీ పథకం పనులను పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీపీ బోకం సూర్యకుమారి తెలిపారు. స్థానిక మండల పరిషత్ ఆవరణలో గురువారం నిర్వహించిన 2021-22 ఆర్థిక సంవత్సర మండల స్థాయి సామాజిక తనఖీల ప్రజా వేదికలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతోనే ఆయా గ్రామాల్లో ఉపాధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. జెడ్పీ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు మాట్లాడుతూ నిబద్ధతతో పనులు చేపడితే నాణ్యత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.10.51 కోట్లతో చేపట్టిన పనులకు తనిఖీలు నిర్వహించారు. వీటిలో 429 పనులకు సంబంధించి రూ.8.09 కోట్ల ఉపాధి కూలీలకు చెల్లింపులతో పాటు మెటీరియల్ కాంపినెంట్ రూ. 2.4 కోట్ల చెల్లింపుల తనిఖీలు నిర్వహించారు. తేడా వచ్చిన రూ.18,950 రికవరీ చేయనున్నట్లు తెలిపారు. అడిషనల్ పీడీ ఎం. రోజారాణి, జిల్లా విజిలెన్స్ అధికారి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాల మంజూరుకు పరిశీలన



జి.భీమవరంలో యంత్రాలను చూపుతున్న అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు

కశింకోట : మండలంలోని జి.భీమవరం రైతు భరోసా కేంద్రం నుంచి ఈ ఏడాది రూ.12.60 లక్షల విలువైన వ్యవసాయ ట్రాక్టర్, పవర్ వీడర్, టిల్లర్‌లను అందివ్వడానికి వ్యవసాయ అధికారులు, బ్యాంకు సిబ్బంది గురువారం సంయుక్త పరిశీలన జరిపారు. వీటిని అర్హులకు ఈ నెల్లో అందించే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి స్వప్న తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు, సర్పంచ్‌లు కలగా గున్నయ్యనాయుడు, హనుమంతు వెంకటలక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు అల్లం శంకరరావు, అనకాపల్లి డీసీసీబీ బ్యాంకు మేనేజర్ రజని, ఫీల్డు ఆఫీసర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నృసింహుని పుష్పాంజలి



వరాహలక్ష్మీనృసింహస్వామికి పూలతో అలంకరణ, పండ్లు, స్వీట్ల నివేదన

కశింకోట : కశింకోటలోని పురాతన వరాహలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో గురువారం రాత్రి పుష్పాంజలి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ నెల 1న చైత్ర శుద్ధ ఏకాదశి పురస్కరించుకుని లక్ష్మీనృసింహస్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే. తాజాగా పుష్పాంజలిలో భాగంగా స్వామి వారలను నూతన వస్త్రాలు, పూల దండలు, పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పాలు, వివిధ రకాల మిఠాయిలు(స్వీట్లు), పండ్లు నివేదించారు. ఆలయ ప్రధాన అర్చకుడు అత్తిలి కోదండపాణి ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలను సేవించారు.

వైభవంగా ముత్యమాంబ పండగ

సబ్బవరం: మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ పరిధిలోని చినగొల్లలపాలెం గ్రామ ప్రజల ఆరాధ్యదైవం శ్రీ ముత్యమాంబ అమ్మవారి పండగ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అమ్మవారి అనుపు మహోత్సవంలో భాగంగా గురువారం వేకువజాము నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. మహిళలు పసుపు కుంకుమ, చీరలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అమ్మవారిని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో పాటు అమ్మవారిని దర్శించుకున్నవారిలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, వైఎస్సార్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్‌రాజ్, పార్టీ సీనియర్ నాయకులు బోకం రామునాయుడు, ఎంపీటీసీ బి. దేముడుబాబు, పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు పల్ల కృష్ణ, బోను గంగునాయుడు, సబ్బవరపు సత్యనారాయణ తదితరులు ఉన్నారు. ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో అనకాపల్లికి చెందిన వైఎస్ఎస్ జట్టు మొదటి స్థానంలో నిలిచింది. రెండో స్థానంలో విశాఖలోని చంద్రంపాలెం జట్టు, మూడో స్థానంలో పాడేరు జట్టు నిలిచాయి. విజేతలకు వరుసగా రూ.20 వేలు, రూ.12 వేలు, రూ.8 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేశారు.